## మంచినీటి సమస్యను పరిష్కరించాలి

అంబర్ పేట డివిజన్ లోని పలు ప్రాంతాల్లో రెండు రోజులుగా లోప్రెషర్ మంచినీటి సరఫరా జరుగుతున్నదని వెంటనే పరిష్కరించాలని కార్పొరేటర్ విజయ్ కుమార్‌గౌడ్ అన్నారు. మంగళవారం జలమండలి డీజీఎం విష్ణువర్ధన్ రెడ్డిని కార్యాలయంలో కలసి సమస్యలు వివరించారు. వెంటనే సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు. – గోల్నాక

## శ్మశానవాటికలో చెత్త తొలగింపు

దీపావళి పండుగను పురస్కరించుకొని బాగ్‌అంబర్ పేట డివిజన్ మొహిని చెరువు శ్మశాన వాటికలో పేరుకు పోయిన చెత్తాచెదారాన్ని డివిజన్ కార్పొరేటర్ బి.పద్మా వెంకటరెడ్డి మంగళవారం తొలగింపజేశారు. దీపావళి రోజు వారి పూర్వీకుల సమాధుల వద్ద పూజలు చేస్తారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని కార్పొరేటర్ శ్మశానంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలను శుభ్రం చేయించారు. బీఆర్ ఎస్ నాయకుడు బి.వెంకటరెడ్డి, శ్మశాన వాటిక కమిటీ సభ్యులు శ్రీహరి, జంగయ్య, జీహెచ్ఎంసీ వర్క్ ఇన్ స్పెక్టర్ రవి తదితరులు పాల్గొన్నారు. – అంబర్‌పేట

## పండుగల వేల 144 సెక్షన్ ఏమిటీ

● వెంటనే ఉపసంహరించుకోవాలి

బీఆర్ఎస్ నాయకుడు ఎం.ఆనంద్‌కుమార్

అబిడ్స్, అక్టోబర్ 29 : హిందువులు అత్యంత వైభవోపేతంగా జరుపుకునే దీపావళి పండుగను పురస్కరించుకుని నగరంలో పోలీసులు ప్రవేశ పెట్టిన 144 సెక్షన్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకుడు ఎం. ఆనంద్‌కుమార్‌గౌడ్ డిమాండ్ చేశారు. గౌలిగూడలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. దీపావళి పండుగను భారతీయులు ఎంతో వైభవోపేతంగా జరుపుకుంటారని ప్రభుత్వం 144 సెక్షన్‌ను అమలు చేయడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారన్నారు. పండుగల సమయంలో ఇలాంటి సెక్షన్‌లు పెట్టడంలో ప్రభుత్వం ఆంతర్యమేమిటో అర్థం కావడం లేదన్నారు. ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

# సోరియాసిస్ అంటువ్యాధి కాదు, చికిత్స ఉంది

● ప్రపంచ సోరియాసిస్ దినోత్సవం సందర్భంగా ఉస్మానియాలో నిర్వహించిన అవగాహన ర్యాలీలో సూపరింటెండెంట్ డాక్టర్ రాఖేశ్ సహాయ్

ఉస్మానియా దవాఖానలో సోరియాసిస్‌పై నిర్వహించిన అవగాహన ర్యాలీలో సూపరింటెండెంట్ డాక్టర్ సహాయ్, డాక్టర్ భూమేశ్‌కుమార్

సుల్తాన్‌బజార్, అక్టోబర్ 29 : సోరియాసిస్ అంటువ్యాధి కాదని ఈ వ్యాధికి చికిత్స ఉందని ఉస్మానియా దవాఖాన సూపరింటెం డెంట్ డాక్టర్ రాఖేశ్ సహాయ్ అన్నారు. ఈ మేరకు మంగళవారం ప్రపంచ సోరియాసిస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని డీవీఎల్, ఐఏడీవీఎల్ తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో సోరియాసిస్‌పై ప్రజలలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్లకార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని దవాఖాన డీవీఎల్ విభాగం హెచ్‌వోడీ ప్రొఫెసర్ డాక్టర్ భూమేశ్‌కుమార్ కటకంతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ సోరియాసిస్ వ్యాధి చికిత్స తీసుకుంటే నయమవుతుందని అన్నారు. డాక్టర్ భూమేశ్‌కుమార్ మాట్లాడుతూ సోరియాసిస్‌పై ప్రజలలో అవగాహన కల్పించి అపోహలను తొలగించాలని అన్నారు. ఉస్మా నియా సూపరింటెండెంట్ చాంబర్ వద్ద నుంచి ప్లకార్డులు ప్రదర్శిస్తూ ఉస్మానియా ప్రాంగణంలో ర్యాలీ నిర్వహించారు. ఆరోగ్య కరమైన చర్మం, శరీరం, ఆరోగ్యకరమైన దేశాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ ర్యాలీలో నర్సింగ్ విద్యార్థినులు సోరియాసిస్ అంటు వ్యాధి కాదు.. చికిత్స ఉంది అని నినాదాలతో ర్యాలీ సాగింది. అనంతరం నిర్వహించిన ఎడ్యుకేషనల్ సెషన్‌లో గత సంవత్సరం పీజీలు సోరియాసిస్‌పై రోగి రూపంలో బోధనా సెషన్‌ను నిర్వహించి అందరికీ అవగాహన కల్పించారు. పీటీఎస్‌లకు సోరియాసిస్‌పై ఉచిత మందుల పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్‌లు డాక్టర్ అరుణ, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సుధీర్‌తో పాటు వైద్యులు, పీజీలు, నర్సింగ్ సిబ్బంది, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## దేవాదాయ శాఖ కమిషనర్‌కు సన్మానం

దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన జండగే హనుమంతు కొండిబాను మంగళవారం ఆ శాఖ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాండూరి క్రిష్ణమాచారి, ఆ శాఖ జేఏసీ కన్వీనర్ పరాశరం రవీంద్రాచార్యులు, వర్కింగ్ ప్రెసిడెంట్ అగ్నిహోత్ర చంద్ర శేఖరశర్మ, కొమురవెల్లి దేవస్థాన ప్రధాన అర్చకుడు మల్లికార్జున, దేవాదాయ శాఖ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి మిక్కిలినేని సురేశ్ తదితరులు కమిషనర్‌ను ఆయన చాంబర్‌లో కలిసి సన్మానించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. – సుల్తాన్‌బజార్, అక్టోబర్ 29

## యువత స్వయం ఉపాధి పొందడం అభినందనీయం

ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా యువత వ్యాపారాలు పెట్టుకొని స్వయం ఉపాధి పొందడం అభినందనీయమని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. కాచిగూడకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు సయ్యద్ ఫీరోజ్ ఆధ్వర్యంలో మోతిమార్కెట్‌లో ఏర్పాటు చేసిన టీ అండ్ స్నాక్స్ షాపును ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు భీష్మాదేవ్, బబ్లూసింగ్, అంటోని, ప్రకాశ్‌యాదవ్, శ్రీకాంత్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు. – కాచిగూడ, అక్టోబర్ 29

## ఉన్నతమైన పుస్తకం 'బాపుగారితో నేను'

బ్నిం రచించిన 'బాపుగారితో నేను' పుస్తకావిష్కరణలో పాల్గొన్న వక్తలు

తెలుగు యూనివర్సిటీ, అక్టోబర్ 29 : అక్షజ్ఞ పబ్లికేషన్స్, హాస్యానందం ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత కళారత్న అవార్డుగ్రహీత బ్నిం రచించిన 'బాపుగారితో నేను' పుస్తకావిష్కరణ కార్యక్రమం తెలంగాణ సారస్వత పరిషత్తులో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వ్యాఖ్యాత డాక్టర్ ముదునూరు వేంకటేశ్వరరావు రచించిన నామరామాయ ణం తెలుగు, ఆంగ్ల వ్యాఖ్యానం పుస్తకం, ప్రముఖ కార్టూనిస్టు కమల్ కార్టూన్‌ల పుస్తకం గిరీశం కార్టూన్లను వక్తలు ఆవిష్కరించారు. హాస్యానందం పత్రిక నిర్వహించిన కార్టూన్ పోటీల విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. మాజీ ఐఏఎస్ డాక్టర్ కె.వి. రమణాచారి, రచయిత డాక్టర్ యండమూరి వీరేంద్రనాథ్, హాస్యనటులు సుదర్శన్, కవి డాక్టర్ ఓలేటి ప్వాతీశం, గజల్ కవయిత్రి డాక్టర్ ఉప్పలపాటి కుసుమ పాల్గొని రచయితల కృషిని కొనియాడారు. జయశ్రీ బృందం పాటల పందిరి, బ్నిం రచించిన జలసంరక్షణం అంశానికి ఉమదేవులపల్లి బృందం చేసిన కాళీయ మర్ధనం నృత్య ప్రదర్శన ఆకట్టుకున్నది.

## కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్‌కు..

రాష్ట్ర కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్వీ కర్ణన్‌ను మంగళవారం తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ నరహరి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ లాలూ ప్రసాద్ రాథోడ్, కోశాధికారి డాక్టర్ రవూఫ్, కార్యదర్శి డాక్టర్ మురళి, కార్యవర్గ సభ్యులు డాక్టర్ సుధాకర్ కలిసి పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. ఈ సందర్భంగా సీఎఫ్‌డబ్ల్యూ ఆర్వీ కర్ణణ్ తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘానికి ఎన్నికైన సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. – సుల్తాన్‌బజార్, అక్టోబర్ 29

# రేపు నింబోలిఅడ్డాలో సదర్ వేడుకలు

● హాజరు కానున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఎమ్మెల్యేలు తలసాని, కాలేరు వెంకటేశ్ తదితరులు

కాచిగూడ, అక్టోబర్ 29: రేపు కాచిగూడలోని నింబోలిఅడ్డాలో నిర్వహించే సదర్ వేడుకలకు రాజకీయాలకు అతీతంగా పాల్గొనాలని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కార్యదర్శి కన్నె రమేశ్‌యాదవ్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. దీపావళి పండుగను పురస్కరించుకుని ఆనాదిగా వస్తున్న కుల ఆచార సంప్రదాయాల పద్ధతులను యాదవులు ప్రతిఏడు రమేశ్‌యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించే సదర్ సమ్మేళన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. రేపటి సదర్ ఉత్సాహలను కాచిగూడ నింబోలిఅడ్డా మbంకాళి దేవాలయం వద్ద నిర్వహించేందుకు భారీ ఎత్తున ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, ఎంపీ డాక్టర్ లక్ష్మణ్, మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్, మాజీ మంత్రి కృష్ణయాదవ్, యాదవ సంఘం అధ్యక్షుడు బాబూరావుయాదవ్, ఆర్. లక్ష్మణ్‌యాదవ్, డాక్టర్ గౌతంరావు, జగ్గుయాదవ్, కార్పొరేటర్లు ఉమాదేవి, అమృత పాల్గొంటారని ఆయన తెలిపారు. రేపు నింబోలిఅడ్డలో జరిగే సదర్ వేడుకలను తిలకించడానికి నగరంలోని పలు ప్రాంతాల నుంచి వేలాది మంది తరలివస్తారని ఆయన పేర్కొన్నారు.

## విద్యార్థులు పరిశోధనలు చేసి దేశాభివృద్ధికి తోడ్పడాలి

కార్యక్రమంలో పాల్గొన్న ప్రొఫెసర్ జహంగీర్, మాజీ ఎంపీ శ్రీనివాస్‌రావు తదితరులు

కాచిగూడ,అక్టోబర్ 29: విద్యార్థులు కొత్త ఆలోచనలతో దేశ అభివృద్ధి, సమాజ ప్రగతికి తోడ్పడాలని ఓయూ బిజినెస్ మేనేజ్‌మెంట్ హెచ్‌ఓడీ ప్రొఫెసర్ వై. జహంగీర్ అన్నారు. బర్కత్‌పుర అవంతి పీజీ కళాశాల ఆధ్వర్యంలో సయోనర- 2024 పేరుతో నిర్వహించిన వేడుకల్లో మంగళవారం విద్యార్థులు పలు రకాల సాంస్కృతిక ప్రదర్శలతో అట్టహాసంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా జహంగీర్, ప్రొఫెసర్ డాక్టర్ మురళీధర్‌రెడ్డి, చరణ్ లక్కారాజు, అవంతి విద్యాసంస్థల చైర్మన్ ఎం.శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు. అవంతి కళాశాలల అధ్యక్షురాలు ఎం.జ్ఞానేశ్వరి, జనరల్ సెక్రటరీ డాక్టర్ ఎం.ప్రియాంక, ఎండీ శ్రావణ్‌కుమార్, ఉపాధ్యక్షుడు నందీశ్, హెచ్‌ఆర్ జయప్రద, ప్రిన్సిపాల్ అప్పారావు, సెక్రటరీ సాయిరాం పాల్గొన్నారు.

## సదర్‌ను అధికారింగా నిర్వహించడం హర్షనీయం

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ అనిల్‌కుమార్‌యాదవ్

రవీంద్రభారతి, అక్టోబర్ 29 : సదర్ ఉత్సవాలను రాష్ట్ర పండుగగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడం పట్ల రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్‌యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో యాదవ సంఘాలతో కలిసి ఆయన మాట్లాడారు. సదర్ ఉత్సవాలను ఉమ్మడి పది జిల్లాలో నిర్వహిస్తామని వెల్లడించారు. ఉత్సవాల నిర్వహణకు రూ. 1.50 కోట్లు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు, కృతజ్ఞతలు తెలిపారు. కులాలు, మతాలకు అతీతంగా సదర్ సమ్మేళనాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో యాదవ సంఘం నేతలు శంకర్‌యాదవ్, పాండుయాదవ్, మహేందర్, శంకర్‌రావు, నిరంజన్, అడ్డకేట్ అనిల్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్‌కే సమాజ్ దసరా సమ్మేళనం

రహీంపురా హైదరాబాద్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించిన దసరా సమ్మేళనంలో సమాజ్ ప్రతినిధులు

అబిడ్స్, అక్టోబర్ 29 : ఎస్ఎస్‌కే సమాజ్ రహీంపురా హైదరాబాద్ తెలంగాణ ఆధ్వర్యంలో రహీంపురాలోని భవనంలో నిర్వహించిన దసరా సమ్మేళనానికి నగర నలుమూలల నుంచి సమాజ్ సభ్యులు భారీగా తరలి వచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోనేరి చంద్రసా, నగరి లక్ష్మీనారాయణ పాల్గొని ప్రసంగించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం నిర్వహించిన దసరా సమ్మేళనానికి ప్రజలు అధిక సంఖ్యలో తరలి రావడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా పదవ తరగతి నుంచి పీజీ వరకు విద్యనభ్యసించి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో పూజారి రాజేశ్వర్ సావజి, అశోక్ చవాన్, జీత్రి విఠల్, నగరి సురేందర్, చవాన్ యశ్వంత్, నర్సింగ్‌రావు, రతన్ మహేశ్, గణేశ్‌పవార్, కె. రవి, మీడియా కమిటీ చైర్మన్ హెచ్ కుమార్, సిరిగిరి గోపాలకృష్ణ, టి జై ప్రకాశ్, విశ్వనాథ్ ఆనంద్, దగుడు శ్యాం, అజయ్ చవాన్, శ్రీధర్, జి. సునీల్, శ్రీనివాస్, సురేశ్, గణపత్, కె. దురేశ్, చవాన్ గణేశ్, ధన్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనం మాయం

కాచిగూడ, అక్టోబర్ 29 :పార్కింగ్ చేసిన ద్విచక్రవాహనం మాయమైన ఘటన కాచిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. డీఎస్సై గండికోట సురేశ్‌కుమార్ వివరాల ప్రకారం.. జిల్లెలగూడలోని సాయినగర్‌కు చెందిన లక్ష్మయ్య కుమారుడు దొంతుల వెంకటయ్య(38) ప్లంబర్. ఈ నెల 22వ తేదీన కాచిగూడలోని నిఖిల్ ఫాస్ట్ ఫుడ్ ముందు టీఎస్ 07 జీ 5149 ద్విచక్ర వాహనాన్ని పార్క్ చేసి 10 నిమిషాల తరువాత చూసేసరికి ద్విచక్రవాహనం కనబడలేదు. చుట్టు పక్కల, ఇతర ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. మంగళవారం రాత్రి వెంకటయ్య కాచిగూడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు డీఎస్సై తెలిపారు.

## అక్రమంగా మద్యం అమ్మకం

చార్మినార్, అక్టోబర్ 29 : అక్రమంగా మద్యం అమ్ముతున్న బెల్ట్‌షాప్‌లపై దక్షిణ మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. ఛత్రినాక, దక్షిణమండలం టాస్క్‌ఫోర్స్ పోలీసులు తెలిపిన ప్రకారం.. ఉప్పుగూడ, రెడ్డిసంఘం ప్రాంతాల్లో చంద్రమోహన్‌గౌడ్, ప్రభాకర్‌రెడ్డి బెల్ట్‌దుకాణాలు నిర్వహిస్తున్నారనే సమాచారం మేరకు నిందితుల ఇండ్లపై దాడులు నిర్వహించి రూ. 71.170 వేల విలువ గల వివిధ రకాల మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. తదుపరి విచారణ నిమిత్తం నిందితులను ఛత్రినాక పోలీసులకు అప్పగించామని అన్నారు.

## లైంగిక దాడి కేసులో ఏడేండ్ల జైలు..5వేల జరిమానా

నాంపల్లి కోర్టులు, అక్టోబర్ 29 (నమస్తే తెలంగాణ) : మలక్‌పేట పోలీసు స్టేషన్ పరిధిలో జరిగిన లైంగిక దాడి కేసులో మణికుమార్‌కు ఏడేండ్ల జైలు శిక్షతోపాటు రూ.5వేల జరిమానా విధిస్తూ పోక్సో కోర్టు జడ్జి పుష్పలత బుధవారం తీర్పు చెప్పారు. బాధితురాలికి రూ.4 లక్షల నష్టపరిహారాన్ని హైదరాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అందించాలని కోర్టు ఉత్తర్వుల్లో పేర్కొంది. 14 సంవత్సరాల వయస్సు గల బాలిక అమ్మమ్మ, తాతల దగ్గర పెరుగుతున్నది. 2019 సెప్టెంబర్ 12న గణేశుల నిమజ్జనం పూర్తి అయిన తర్వాత రాత్రి సమయంలో బాలిక ఇంటికి చేరుకుంటున్న తరుణంలో నిందితుడు వెంబడించి, దగ్గరలో ఉన్న కారు బ్యారేజీకి బాలికను తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. బాలికను కాపాడిన మామ నేరుగా మలక్‌పేట పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లాడు. పోలీసు అధికారి ఏడు కోండలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన పిదప కోర్టుకు చార్జిషీట్ దాఖలు చేశారు. సుదీర్ఘ విచారణ చేపట్టిన కోర్టు సాక్షుల వాంగ్మూలాల ప్రకారం కేసు రుజువుకావడంతో నిందితుడికి శిక్షను ఖరారు చేసింది.

## ప్రశాంతంగా ఐఎంఏ రాష్ట్ర శాఖ కమిటీ ఎన్నిక

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర శాఖకు ఎన్నికైన కమిటీ సభ్యులతో ఎన్నికల కమిషన్ చైర్మన్ డాక్టర్ విజయ్‌చందర్‌రెడ్డి

సుల్తాన్‌బజార్, అక్టోబర్ 29 : ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ) తెలంగాణ రాష్ట్ర శాఖ నూతన కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ మేరకు ఎన్నికల కమిషన్ చైర్మన్ డాక్టర్ విజయ్‌చందర్‌రెడ్డి 2024-25-2025-26 ఎన్నికల వివరాలను వెల్లడించారు. ఐఎంఏ రాష్ట్ర శాఖలో పలు పోస్టులు ఏక గ్రీవంగా ఎన్నికైనప్పటికీ 12 పోస్టులకు ఆదివారం ఎన్నికలు జరిగాయని వివరించారు. ఐఎంఏ రాష్ట్ర శాఖ 2024-25 ప్రెసిడెంట్ ఎలెక్ట్‌గా డాక్టర్ పి. కిషన్, 2025-26 ప్రెసిడెంట్ ఎలెక్ట్‌గా డాక్టర్ వి. విజయ్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శిగా డాక్టర్ వి. అశోక్, కోశాధికారిగా డాక్టర్ టి.దయాల్ సింగ్, ఉపాధ్యక్షుడిగా డాక్టర్ జక్కుల విజయ్‌రావులతో పాటు పలువురు ఎన్నికైనట్లు ఆయన వివరించారు. ఈ సందర్భంగా నూతన కమిటీకి ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

## డ్రైనేజీ సమస్యలు లేకుండా చూడాలి

ప్రజలకు డ్రైనేజీ సమస్యలు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కార్వాన్ ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్ మొహినుద్దీన్ అన్నారు. మంగళవారం టోలిచౌకి, నానల్‌నగర్ డివిజన్‌లలో డ్రైనేజీ సమస్యలను జీహెచ్ఎంసీ సర్కిల్ -13 ఈఈ వెంకటశేషయ్య, డిప్యూటీ ఈఈ రామకృష్ణలతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, నానల్‌నగర్ కార్పొరేటర్ ఎండీ నసీరుద్దీన్ పాల్గొన్నారు. -మెహిదీపట్నం, అక్టోబర్ 29

## గోల్కొండ ఆస్పత్రిలో క్యాన్సర్ నివారణపై అవగాహన




కార్వాన్ నియోజకవర్గం గోల్కొండ కోట ఏరియా ఆస్పత్రిలో మంగళవారం క్యాన్సర్ నివారణపై డాక్టర్లకు, వైద్య సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆస్పతి సూపరింటెండెంట్ డాక్టర్ పి. వి.శ్రీనివాస్ రావుతో పాటు అంకాలజీ నిపుణులు డాక్టర్లు రాకేశ్‌కుమార్, గౌతమి, సయ్యద్ అక్రం తదితరులు పాల్గొన్నారు. – మెహిదీపట్నం, అక్టోబర్ 29

## స్ట్రోక్ వచ్చిన నాలుగున్నర గంటలలోపు తీసుకురావాలి

గన్‌ఫౌండ్రీ ఆడిటోరియంలో నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడుతున్న గ్రీన్ ఫీల్డ్ మల్లారెడ్డి బ్రెయిన్ అండ్ హార్ట్ హాస్పిటల్ వైద్యులు

సుల్తాన్‌బజార్,అక్టోబర్ 29 : స్ట్రోక్ వచ్చిన నాలుగున్నర గంటల లోపు బాధితుడిని దవాఖానకు తీసుకువెలితే ముప్పు నుంచి కాపాడ వచ్చని, స్ట్రోక్ ద్వారా ప్రభావితమైన మెదడు కణాలను మార్చిడి చేయలేక పోయినా, జీవించి ఉన్న కణాలను ఇంజెక్షన్‌తో రక్షించవచ్చని గ్రీన్ ఫీల్డ్ మల్లారెడ్డి బ్రెయిన్ అండ్ హార్ట్ హాస్పిటల్ వైద్యులు పేర్కొన్నారు. మంగళవారం గన్‌ఫౌండ్రీలోని మీడియా ప్లస్ ఆడిటోరియంలో వరల్డ్ హార్ట్ స్ట్రోక్ డే సందర్భంగా నిర్వహించిన అవగాహన సదస్సులో న్యూరో ఫిజీషియన్ షకీబ్ అహ్మర్, న్యూరో సర్జన్ డాక్టర్ మహమ్మద్ అలీ, జనరల్ ఫిజీషియన్, డయాబెటాలజిస్టు డాక్టర్ మహ్మద్ యూసుఫ్, సర్జన్ డాక్టర్ సతీశ్ మాట్లా డుతూ బ్రెయిన్ స్ట్రోక్ రెండు రకాలుగా ఉంటుందని,మెదడుకు రక్తాన్ని చేరవేసే సిరలో రక్తం గడ్డకట్టినా, మెదడు లోపలి భాగంలో నరాలు చిట్లినా ఆక్సిజన్ అందక స్ట్రోక్ వస్తుందని అ న్నారు. పొగాకు, ఆల్కహాల్ వినియోగం, షుగర్ వ్యాధి, ఊబకాయం, అధిక రక్త పోటు బ్రెయిన్ స్ట్రోక్‌కు కారణమవుతున్నాయని అన్నారు. నవ్వే సమయంలో ముఖం వంకర పోవడం, రెండు చేతులు పైకి లైపెటప్పుడు సమయం పడుతున్నా స్ట్రోక్ లక్షణాలని వారు వివరించారు. నేటి యువత జీవన శైలిలో మార్పులు, జంక్ ఫుడ్ తినడం, తీరిక లేని పనివేళలు, వ్యాయామం చేయక పోవడం ఇవన్నీ గుండె జబ్బులకు దారి తీస్తున్నాయని తెలిపారు. ఆరోగ్యవంతమైన జీవితం కోసం పండ్లు, కూరగాయలు తినాలని వారు సూచించారు.

## ముగిసిన మాజీ ఎమ్మెల్సీ ఇంద్రసేనారెడ్డి అంత్యక్రియలు

ఇంద్రసేవారెడ్డి భౌతిక కాయానికి శ్రద్ధాంజలి ఘటిస్తున్న మాజీ ఎంపీ వి.హనుమంతరావు

అంబర్‌పేట, అక్టోబర్ 29 : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ ఎస్. ఇంద్రసేనారెడ్డి అంత్యక్రియలు మంగళవారం జుబ్లీ హిల్స్‌లోని మహాప్రస్థానంలో ముగిశాయి. బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల ఆశ్రునయనాల మధ్య అంత్యక్రియలు గావించారు. నల్లకుంట కూరగాయల మార్కెట్‌లో గల ఆయన ఇంటి వద్ద భౌతికకాయాన్ని ఉంచగా పలువురు వచ్చి శ్రద్ధాంజలి ఘటించారు. మైహోం అధినేత జూపల్లి రామేశ్వర్‌రావు దంపతులు, మాజీ ఎంపీ వి.హనుమంతరావు, ఎం.ఎ.ఖాన్, ఎమ్మెల్సీ ప్రొ.కోదండరామ్, భానుప్రసాద్, మాజీ మంత్రి జి.సంభాని చంద్రశేఖర్, అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, మాజీ ఎమ్మెల్యే మర్రి శశిధర్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎడ్ల సుధాకర్ రెడ్డి, సరస్వతి ఉపాసకుడు దైవజ్ఞశర్మ, బీసీ కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, టాంకామ్ మాజీ చైర్మన్ బి.రంగారెడ్డి, టీపీసీసీ ఎస్సీసెల్ మాజీ అధ్యక్షుడు జేబీ శ్యామ్‌రావు, టీపీసీసీ సేవాదళ్ మాజీ చీఫ్ ఆర్గనైజర్ పొన్నాడ సుబ్రమణ్యం, నల్లకుంట కార్పొరేటర్ వై.అమృత, మాజీ కార్పొరేటర్లు దిడ్డి రాంబాబు, పులిజగన్, గరిగంగి రమేశ్, రెడ్డి సంఘాల ప్రతినిధులు దేవిరెడ్డి విజితారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన సినీసుస్వరాలు

రవీంద్రభారతి,అక్టోబర్ 29 : మహతీ నాదస్వరాలు-గాన కళా సోపానాలు మ్యూజికల్ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం రవీంద్ర భారతిలోని సమావేశ మందిరంలో సినీ సుస్వరాలు బాలసుబ్రహ్మణ్యం ఆలపించిన గీతాలను ప్రముఖ గాయకురాలు, సంస్థ వ్యవస్థాపకురాలు పద్మశ్రీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రేడియాలజిస్ట్ డాక్టర్ విజయ్‌కుమార్, దైవజ్ఞశర్మ విచ్చేసి జ్యోతి ప్రజ్వలనం చేసి గాయకులను సత్కరించారు. ఈ సందర్భంగా గాయకురాలు పద్మశ్రీ బృందం ఆలపించిన సినీ సుస్వరాలు వీక్షకులను మంత్రముగ్ధులను చేసింది.

## సమాజ సేవకులకు గౌరవ డాక్టరేట్ల ప్రదానం

డాక్టర్ అంబికకు గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేస్తున్న వక్తలు

రవీంద్రభారతి,అక్టోబర్ 29: చిన్నారావ్ వెల్ఫేర్ సొసైటీ, చారిటబుల్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో పలువురు సమాజ సేవకులకు ఇంటర్ నేషనల్ గ్లోబల్ పీస్ యూనివర్సిటీ వారు గౌరవ డాక్టరేట్ల ప్రదానోత్సవ కార్యక్రమం మంగళవారం రవీంద్రభారతిల